నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం | 2 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10



## అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

2 లో





# వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

### వికసిత్ భారత్ లక్ష్యం

### బడ్జెట్లో రైతులు, వ్యవసాయరంగానికి రూ.1.27లక్షలకోట్లు..!

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

మోదీ సర్కారు హయంలో పదేళ్ల ప్రగతిని ప్రస్తావిస్తూనే వచ్చే 25 ఏళ్లలో సాధించాల్సిన అభివృద్ధికి బాటలు వేస్తూ కేంద్ర ప్రభుత్వం 2024 - 25 ఆర్థిక ఏడాదికి మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేద, మధ్య తరగతి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 47 లక్షల 65 వేల 768 కోట్ల రూపాయల అంచనాలతో బడ్జెట్ ను పార్లమెంట్లో సమర్పించారు. బడ్జెట్లో ఇతర రంగాలకు మాదిరిగానే వ్యవసాయంపై కీలక ప్రకటనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం లోక్సభ ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్ను గురువారం పార్లమెంట్లో ప్రవేశపెట్టింది. నిర్మలా సీతారామన్ మిగతా 2లో..

- హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్...

## జిల్లా ఎస్పీ ఎదుట మావోయిస్టు పార్టీ సెక్షన్ కమాండర్

### లొంగిపోయిన నక్సలైట్లకు అండగా ఉంటామని ఎస్పీ వెల్లడి

### ప్రభుత్వం కల్పిస్తున్న సరెండర్ కం రిహాబిలిటేషన్ సద్వినియోగం చేసుకోవాలని మావోలకు ఎస్పీ సూచన



7 లో

# సాగు భూమికి వైరస్ కాటు

### నాటు వేసి రోజులు గడుస్తున్న దుబ్బు చేయని పంట పొలాలు

### ఆందోళనలో అన్నదాతలు

### నాటువేసిన భూమిని దమ్ము చేసి మళ్లీనాటు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్ సూర్య) : సాగు భూమికి వైరస్ సోకిందా.. నమ్ముకున్న నేలతల్లి అన్నదాతను అప్పుల పాలు చేస్తుందా... నేడు మండలంలోని పలువురు రైతుల్లో నెలకొని ఉన్న సందేహాలు. వివరాల్లోకి వెళితే రబి పంట సాగులో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో రైతులు నాట్లు వేశారు మిగతా 2లో..



# సాగు భూమికి వైరస్ కాటు



మొదటి పేజీ తరువాయి..

అయితే నాటు వేసిన వారం రోజుల్లోనే పంట పొలాలు దుబ్బు చేసి భూమికి పచ్చని చీర కట్టినట్టు వరి నారు ఎదుగుతుంది. కానీ 15 రోజులు దాటిన వరి నాటు దుబ్బు చేయకపోవడంతో చల్వాయి గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏళ్ల తరబడి భూమిని నమ్ముకొని పంట పొలాలు సాగు చేస్తున్న ఇటువంటి సమస్య ఎప్పుడు ఉత్పన్నం కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాటు వేసిన పొలాన్ని తిరిగి దమ్ము చేసి నాటు వేయడం వ్యవసాయంలో దురదృష్టకరమైన సంఘటనని దీంతో ఒక ఎకరాకు రైతుకు అదనంగా పదివేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా వ్యవసాయ అధికారులు స్పందించి సాగు భూమిలో లోపాన్ని రైతులకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు



గోవిందరావుపేట, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్ సూర్య): సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ అధికారులు ఆదేశాలను జారీ చేశారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో ప్రత్యేక అధికారులు గురువారం బాధ్యత స్వీకరించారు. బాలాజీనగర్ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఐబీ ఏఈ సయ్యద్ హర్షద్, బుస్సాపూర్ ప్రత్యేక అధికారిగా వ్యవసాయ శాఖ అధికారి కైత జితేందర్ రెడ్డి, చల్వాయి ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో జూలూరు ప్రవీణ్ కుమార్, గాంధీనగర్ ప్రత్యేక అధికారిగా ఎంఈఓ గొంది దివాకర్, గోవిందరావుపేట ప్రత్యేక అధికారిగా ఎంపీఓ సజిదా బేగం, కర్లపల్లి ప్రత్యేక అధికారిగా ఐబీ ఏఈ అరకుల క్రాంతి, కోటగడ్డ ప్రత్యేక అధికారిగా ఉపేందర్ రెడ్డి, లక్నవరం ప్రత్యేక అధికారిగా హెడ్మాస్టర్ బడిగ తిరుపతి, లక్ష్మీపూర్ ప్రత్యేక అధికారిగా హెడ్మాస్టర్ కల్తి శ్రీనివాస్, మచ్చాపూర్ ప్రత్యేక అధికారిగా జరుపుల మమత డిప్యూటీ తాసిల్దార్, మోట్లగూడెం ప్రత్యేక అధికారిగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ముత్తాపూర్ ప్రత్యేక అధికారిగా ప్రధానోపాధ్యాయులు వండాల శ్రీనివాస్, పాపయ్యపల్లి ప్రత్యేక అధికారిగా రాపోలు హారిక, పస్రానాగారం ప్రత్యేక అధికారిగా తాసిల్దార్ నెల్లుట్ల సృజన్ కుమార్, రాఘవపట్నం ప్రత్యేక అధికారిగా వెటర్నరీ వైద్యులు వరికోటి రాజశేఖర్, రామ్ నగర్ ప్రత్యేక అధికారిగా ఐబీ డిఈ చిదిరాల శ్రీనివాస్, రంగాపూర్ ప్రత్యేక అధికారిగా ప్రధానోపాధ్యాయులు కుందూరు సోమిరెడ్డి, సోమలగడ్డ ప్రత్యేక అధికారిగా కాటం మల్లారెడ్డి ప్రధానోపాధ్యాయులు గురువారం ఆయా గ్రామ పంచాయతీలలో బాధ్యతలను స్వీకరించారు

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల కృషి అమోఘం..!

**మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి**

**పంచాయతీ మంత్రిగా నా హయాంలోనే దేశంలో అభివృద్ధిలో ఎన్నో అవార్డులు**

**మాజీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



పాలకుర్తి, పిబ్రవరి01 (మేజర్ న్యూస్ సూర్య): ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువ లేనిదని రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ అన్నారు. మాజీ సిఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో అనేక పథకాలు అమలు పరిచి దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని అవార్డులు తెలంగాణ కు రావడం గత ప్రభుత్వ పనితీరుకు, సర్పంచులు చేసిన కృషి అని ఆయన అన్నారు. గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులో, నర్సరీలు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్ధంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. నేను పంచాయతీరాజ్ శాఖ కి మంత్రి గా గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం, అనేక అవార్డులు నా శాఖకు దేశ స్థాయిలో రావడం నాకూ చాలా సంతోషంగా ఉందన్నారు.జ

## వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

మొదటి పేజీ తరువాయి..

వరుసగా ఆరోసారి బడ్జెట్ను పార్లమెంట్కు సమర్పించారు బడ్జెట్లో ఇతర రంగాలకు మాదిరిగానే వ్యవసాయంపై కీలక ప్రకటనలు చేశారు. బడ్జెట్లో వ్యవసాయ, రైతు సంక్షేమానికి రూ.1.27 లక్షల కోట్లు కేటాయించారు. రైతులే మన 'అన్నదాతలు' అని ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పీఎం–కిసాన్ సమ్మాన్ యోజన కింద, సన్నకారు, చిన్న రైతులతో సహా 11.8 కోట్ల మంది రైతులకు ప్రతి సంవత్సరం ప్రత్యక్షంగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. లోక్సభ ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేసింది. బడ్జెట్లో కీలక విషయాల్లో కోత అనంతరం కార్యకలాపాల్లో ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంలో పెట్టుబడులు ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. నానో–డీఏపీ వినియోగం అన్ని ఆగ్రో క్లైమెటిక్ జోన్స్కు విస్తరించన్నట్లు పేర్కొన్నారు. నూనెగింజల విషయంలో స్వావలంభన సాధించేందుకు 'ఆత్మనిర్భర్ ఆయిల్ సీడ్' కార్యక్రమాన్ని తెలిపారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో ఓటరుగా నమోదుకోసం ఫామ్18 లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ ఓటు హక్కు ఉన్నా (సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన) మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ప్రస్తుతం ఆ ఓటరు జాబితా చెల్లదని₹అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం–18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి కలెక్టర్ తెలిపారు.

# వాహన తనిఖీల్లో భద్రతపై అవగాహన



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని చౌరస్తాలో గురువారం చిట్యాల సిఐ దాసరపు వేణు చందర్, మొగుళ్ళపల్లి

**హెల్మెట్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధరించాలి**

**చిట్యాల సిఐ దాసారపు వేణు చందర్,**

**మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్**

ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ ల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టి.. వాహనదారులకు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వేణు చందర్, మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ లు వాహనదారుల నుద్దేశించి మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దన్నారు. వేగం వద్దు..ప్రాణమే ముద్దు, అతివేగంగా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ వ్యక్తి కుటుంబాలు వీధిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలను నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలను కలిగి ఉండాలన్నారు. లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. అనంతరం వాహన తనిఖీల్లో నెంబర్ ప్లేట్స్, డాక్యుమెంట్స్ లేని వాహనాలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు.

## ఎల్లారెడ్డిపల్లిలో ఇంతలా రాజేందర్ రెడ్డికి అభినందన సభ



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: నేటితో సర్పంచ్ ల పదవి కాలం ముగియనుండడంతో మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డికి గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు, అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంత రం సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. నిరంతరం ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందిన పెంతల రాజేందర్ రెడ్డి మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి మాట్లాడారు. నన్ను ఆదరించి ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు నేను ఎల్లకాలం విధేయుడిగా ఉంటానని, సర్పంచ్ అనే పదవికి మాత్రమే విరమణ చేస్తున్నానని..ప్రజాసేవకు కాదన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయడానికి నాకు సహకరించిన అధికా రులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు కృతజ్ఞత అభివందనలు తెలియజేశారు. అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని, వార్డు సభ్యు లను, గ్రామపంచాయతీ సిబ్బందిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కత్తుల నాగరాజు, పంచాయతీ సెక్రెటరీ ఎండి అజీరా బేగం, వార్డు సభ్యులు గోనె రజిత, కదుర్ల రాజయ్య, మూడెత్తుల లావణ్య, మూడెత్తుల రాజు, కదుర్ల రమ, నిమ్మల భద్రయ్య, నిమ్మల రాణి, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రాయబారపు వేణు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.1 లక్ష 77 వేలు అందజేత



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కణుకుల వేణు ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి గురువారం రూ. 1 లక్ష 77 వేలను మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ లో అందించారు. మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో బస్సు డ్రైవర్ గా పని చేస్తున్న వేణు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా అతని కుటుంబానికి ఆర్థిక సహాయంగా సిద్ధార్థ గురుకుల హైస్కూల్ యాజమాన్యం తరపున రూ. 60 వేలు, సిద్ధార్థ ఉపాధ్యాయులు, డ్రైవర్స్ కలిసి రూ. 60 వేలు, నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన గ్రామస్తులు రూ. 57 వేలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. అందులో నుండి రూ. 1 లక్ష 50 వేలను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి పత్రాలను అతని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వల్ల వేణు, మేడి రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, జక్కుల జగదీష్, గణేష్, రాజు, చేరాలు, చారి, కిషన్, రమేష్, డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్, లక్కు రాజు, బాదావత్ రమేష్, రాఘవులు, టేకుల స్వామి ప్రశాంత్, సునీల్, స్వామి, అనిల్, నాగారం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులపై తప్పుడు ఆరోపణలు తగవు

**బ్యాంకు ఖాతాదారులు**

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ ధర్మరాజు, ఫీల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి లపై మండలంలోని కొందరు వ్యక్తులు కక్షగట్టి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా నిరంతరం కృషి చేస్తున్న బ్యాంక్ అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బ్లాక్ మెయిల్ చేయడం తగదని మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ఎస్ బి ఐ బ్యాంక్ ఖాతాదారులు, రైతులు, మహిళా సంఘాల నాయకులు కోరుతున్నారు. గత కొన్ని ఏండ్లుగా ఎస్ బి ఐ బ్యాంకులో పనిచేస్తున్న అధికారులు ధర్మరాజు, రవీందర్ రెడ్డిలు నిస్వార్థ సేవతో ప్రజల మన్ననలు పొందుతూ..పని ఒత్తిడి భారంతో మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో రూమ్ కిరాయి తీసుకుని..కుటుంబాలకు దూరంగా ఉంటూ..వారు ఎంచుకున్న వృత్తిలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నేరుగా ప్రజలతో, ఖాతాదారులతో సత్సంభందాలను ఏర్పరచుకొని సేవలందిస్తున్న అధికారులపై కొందరు వ్యక్తులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పేపర్ ప్రకటనలు ఇస్తూ.. బ్యాంకు అధికారులను మానసిక్షోభకు గురి చేస్తూ..వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నట్లు మండలంలోని ప్రముఖులు చర్చించుకోవడం విశేషం. ఇలాంటి వారిపై బ్యాంకు ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండలంలోని వివిధ వర్గాల ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదానికి గురైన కార్మికులకి ఎక్స్‌గ్రేషియా

**సహాయక కార్మిక కమీషనర్ జగదీష్**



మహబూబా బాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: అసంఘటిత రంగా ల్లో పనిచేస్తూ ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చే సుకుని ప్రమాదవశాత్తు చని పోయినా, శాశ్వత అంగ వైకల్యం పొందిన అసంఘటి త రంగ కార్మికులకి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నదని జిల్లా కార్మిక శాఖ కమిషనర్ జగదీష్ శుక్రవారం తెలిపారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన క్రింద 26/08/2021 నుంచి 31/03/2022 మధ్య ఈ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయినా (లేక) శాశ్వత అంగ వైకల్యం పొందిన అసంఘ టిత కార్మికుల నామినిలకు, కార్మికులకి ఎక్స్ గ్రేషియా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని మరణించిన కార్మికుల నామినులకు 2 లక్షలు,అంగ వైకల్యం పొందిన కార్మికులకి రూ.1లక్ష అందిస్తుంది. కావున మహబూబాబాద్ జిల్లా లోని అర్హులయిన అసంఘటిత కార్మికులు ఫిబ్రవరి12 సాయంత్రం 5 గం.లలోపు దరఖాస్తు తో పాటు మరణం ధ్రువపత్రం, ఆధార్, ఈ శ్రమ్ కార్డ్ ఎఫ్ ఐ ఆర్ పంచనామా పోస్టుమార్టం రిపోర్ట్ నామిని, బ్యాంక్ అకౌంట్ వివరాలు జతచేసి సహాయక కార్మిక కమీషనర్ కార్యాలయం, ఎఫ్ -24, ఐడి ఓసి కాంప్లెక్స్ లో అందచే యాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు



హనుమకొండ టౌన్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): హన్మకొండ నగరంలోని 4 వ డివిజన్ జ్యోతిరావ్ పూలే కాలనీ లోటస్ ప్రాంతంలో సోమవారం సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారత సాధనలో భాగంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పరికి సుధాకర్ తెలి పారు. ఈ సందర్భంగా డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు 3 నెలలు శిక్షణ అందించిన అనంతరం వారికి బ్యాంక్ లింకేజ్ కల్పించడం జరుగుతుందని తెలిపారు.భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా మహిళా సాధికార కోసం సేవలు అంది స్తామని అన్నారు. గత సంవత్సరం కాలం నుండి ఏడు విడతలుగా మహిళలకు కుట్టు శిక్షణ అందించి ఇప్పటి వరకు15 కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్ ప్రొఫె సర్ కుమారస్వామి ,వన్ స్టాప్ సఖి సెంటర్ వినీలా, శ్రీదేవి,టీచర్ పద్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళలో భూపాలపల్లి సిఐ దంపతుల పూజలు

గణపురం, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురు





వారం భూపాలపల్లి సిఐగా నూతనంగా నియమితులైన దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించిన అనంతరం సీఐ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఆపరేషన్ స్మైల్ 10 కార్యక్రమం జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరిగిందని, నెల రోజుల్లో 41 మంది బాల కార్మికులను విముక్తి కల్పించడం జరిగిందని, అందులో 38 మంది బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారని, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో 28 మంది, కాటారం సబ్ డివిజన్ పరిధిలో 13 మొత్తం 41 మంది ఉన్నారని, బాల కార్మికుల యజమానులకు, బాల కార్మికుల తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఎస్పి వెల్లడించారు. జిల్లాలో ఎక్కడయినా బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారి ఆచూకీ తెలపాలని, తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని సూచించారు. జిల్లాలో బాలకార్మికులు లేకుండా ప్రజలందరూ సహకారం అందించాలని ఎస్పి కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహం లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న , శారీరకంగా, మానసికంగా లైంగిక ఇబ్బందులు ఎదుర్కొంటే స్థానిక పోలీసు అధికారులకు గానీ, 1098 లేదా డయల్- 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్-10 బృందంలో పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని , వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు ఎస్పీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

### ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులపై

## తప్పుడు ఆరోపణలు తగవు

### బ్యాంకు ఖాతాదారులు

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ ధర్మరాజు, ఫీల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి లపై మండలంలోని కొందరు వ్యక్తులు కక్షగట్టి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా నిరంతరం కృషి చేస్తున్న బ్యాంక్ అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బ్లాక్ మెయిల్ చేయడం తగదని మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ఎస్ బి ఐ బ్యాంక్ ఖాతాదారులు, రైతులు, మహిళా సంఘాల నాయకులు కోరుతున్నారు. గత కొన్ని ఏండ్లుగా ఎస్ బి ఐ బ్యాంకులో పనిచేస్తున్న అధికారులు ధర్మరాజు, రవీందర్ రెడ్డిలు నిస్వార్థ సేవతో ప్రజల మన్ననలు పొందుతూ..పని ఒత్తిడి భారంతో మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో రూమ్ కిరాయి తీసుకుని..కుటుంబాలకు దూరంగా ఉంటూ..వారు ఎంచుకున్న వృత్తిలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నేరుగా ప్రజలతో, ఖాతాదారులతో సత్సంభంధాలను ఏర్పరచుకొని సేవలందిస్తున్న అధికారులపై కొందరు వ్యక్తులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పేపర్ ప్రకటనలు ఇస్తూ.. బ్యాంకు అధికారులను మానసిక్షోభకు గురి చేస్తూ..వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నట్లు మండలంలోని ప్రముఖులు చర్చించుకోవడం విశేషం. మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలందిస్తూ.. ఎస్ బి ఐ బ్యాంక్ కు పేరు ప్రతిష్టలను తీసుకువస్తున్న అధికారులపై కొందరు వ్యక్తులు చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే వారి బ్లాక్ మెయిల్ బాగోతాన్ని బయట పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని బ్యాంకు ఖాతాదారులు, రైతులు, మహిళలు అనుకుంటున్నట్లు సమాచారం.

# గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



మహా ముత్తారం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటికి వెళ్లి లక్షలాది కుటుంబాలు అని శ్రామికుల్లో ప్రచారం చేయాలని 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందు నిర్వహించాలని జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిల భారత దేశంలో సంయుక్త కిషోర్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయి తెలంగాణ రాష్ట్రంలో జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంధును జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ప్రజాసంఘాలు సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిఎంపిఎస్ ఐద్వా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మహా ముత్తారం మండల కేంద్రంలోని గ్రామీణ భారత్ బంద్ కు సంబంధించిన కరపత్రాలు వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని,కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు అధికారంలోకి వచ్చే మందు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని అదేవిధంగా స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చిందని వారు గుర్తు చేశారు.

కానీ ఇవేమీ చేయకపోగా అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరిందని, ధరలను నియంత్రి స్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వం ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56% వరకు పెరిగాయని అన్నారు, పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పనుల వాటాను 243 శాతానికి పెంచిందని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులు కార్పొరేట్ల పరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నేషనల్ మానిటైజేషన్ పాలసీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేరుతోటి ప్రభుత్వ ఆస్తులను మొత్తం ప్రైవేటుపరం చేస్తుందని, కార్మికులు మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదారులగా ఉన్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడిందని, కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నదని, అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని వారు మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతంలో కొద్దో గొప్ప ఉపాధి దొరికే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నేరుగాస్తుందని వారన్నారు, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి 200 రోజుల పని కల్పించి రోజు కూలీ 600 రూపాయల ఇవ్వాలని కోరితే అంగీకరించడం లేదని రైతులు పండించిన పంటకు మినిమం సపోర్ట్ ప్రైస్ ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసిందని అనేక సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్న తోడు సాగుదారులకు అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి హక్కు పత్రాలు ఇవ్వకుండా అటవీ నుంచి గెంటి వేసే విధంగా జాతీయ నూతన అటవీ విధానం ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్స్ తీసుకువచ్చి అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడుస్తోందనితుందని, పెట్రోలు డీజిల్ పై పనులు అధికంగా పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెరిగి కొనలేని స్థితికి ప్రజలను దిగజార్చిందని ఈ పరిస్థితుల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలు అతని ధోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయలని మహాముత్తారం మండల కేంద్రంలో జరగబోయే ర్యాలీ ప్రదర్శనకు వేల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య, గడ్డం రాజయ్య, ముక్కెర చంద్రయ్య, వేముల రఘు, బైరవేణి లక్ష్మయ్య, గందె లక్ష్మయ్య, దూలం చంద్రయ్య, వేములవాడ సత్యం, గడ్డం వెంకట్రాజము ముక్కెర లచ్చయ్య, బుర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మాపూర్‌లో కుష్ఠు వ్యాధిపై అవగాహన

మహాదేవపూర్, ఫిబ్రవరి1. మేజర్ న్యూస్ సూర్య: జాతీయకుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా బొమ్మాపూర్లో జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీఎస్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు కుష్టు వ్యాధి పైఅవగాహన కల్పించారు. ఈ వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వల్ల వస్తుందని కృష్టు వ్యాధి మచ్చలు సహజ చర్మం రంగు కంటే తక్కువ లేదా రాగి రంగు కలిగి స్పర్శ ఉండదని ఇది ముఖ్యం గా చర్మానికి,నరాలకు సోకుతుంది నరాలకు ఈ వ్యాది సోకినచో కాళ్ళు లేక చేతులలో తిమ్మిర్లు, బలహీనత మరియు స్పర్శ కోల్పోవుట జరుగుతుందని వివరించారు,వ్యాధి నెమ్మదిగా పెరిగి లెప్రసి వ్యాధి లక్షణాలుబహిర్గతం కావటానికి సగటున 3 నుండి 5 సంవత్సరాలు పడుతుందని 6 నెలల నుండి 12 నెలల బహుళ ఔషాద చికిత్స ద్వారా పూర్తిగా వ్యాధి నయమవుతుందన్నారు, కుష్టు వ్యాది ప్రారంభ దశ లో గుర్తించి యం డి టి బహుళ ఔషద చికిత్స అందిస్తే అంగవైకల్యానికి దారితీయదని ఈ వ్యాది పట్ల భయాన్ని విడనాడలని ఈ వ్యాది పట్ల అవగాహనా కల్పించారు.కృష్టు రహిత భారత్ దేశ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుస్మిత,డాక్టర్ ఇమ్రాన్, పి హెచ్ సి లెప్రసీ నోడల్ పర్సన్ అడప రాజా రమణయ్య, ఏ ఎన్ యం సుశీల, తిరుపతమ్మ,పాఠశాల



ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు సారంగపాణి, రవీందర్, మనోజ్,రామకృష్ణ దేవేందర్, రజిత, ఆశ కార్యకర్త, స్వప్న,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గురువారం గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ ల తో పాటు వార్డు సభ్యులను పంచాయతీ సిబ్బందిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్థులకు పంచాయతీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మహాదేవపూర్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: రాష్టం లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు మండలం లోని అంబట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణా పి ఆర్ టి యు, గోడ పత్రికను,జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ అధ్వర్యంలో ఇంచార్జ ప్రధానోపాధ్యాయురాలు వసంత చేతుల మీదుగా ఆవిష్కరిచారు.ఈ కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ ఈ రాబోయే వేసవి కాలం సెలవులకు ముందుగానే ఆగిపోయిన బదిలీలు,ప్రమోషన్లల సమస్యను తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు,వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రతి పాఠశాల లో తరగతిఒక్కరూ చొప్పున ఉపాధ్యాయ నియమాకం జరగాలని ప్రభుత్వాన్ని కోరారు.జీ.ఓ:317 ద్వారా స్వంత జిల్లాలను వదులుకోవాల్సి వచ్చిన ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సరైన న్యాయం చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు తెలంగాణ జిల్లా సహాధ్యక్షులు బి కుమార స్వామి, జిల్లా కార్యదర్శి కె అశోక్ కుమార్. జిల్లా బాధ్యులు ఈ శరత్. రాంబాబు , మొండయ్య , బజన్ లాల్ ,పాషా , రాంనర్సయ్య,సాయి, రాములు,మేనక,శోబా రాణి కవిత తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం సర్పంచ్‌కు వీడ్కోలు సన్మానం



మహాదేవపూర్ ఫిబ్రవరి 1. మేజర్ న్యూస్ సూర్య: గ్రామ సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ వేమునూరి రమాదేవి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ దూల సమ్మయ్య తో పాటు పాలక వర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు, గ్రామ అభివృద్ధి కు తాను కృషి చేశానని, ఎల్లవేళలా ప్రజలకు అందు బాటులో ఉంటానని సర్పంచ్ రమాదేవి చంద్రశేఖర్ అన్నారు, ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, గ్రామ కార్యదర్శి మంజూర్, మండల ఎస్ సి సే ల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు,సమ్మయ్య,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు,

### రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు

## విజ్ డమ్ విద్యార్థుల ఎంపిక



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): వరంగల్ లోని సుంద రయ్య నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ పోటీల్లో విజ్ డమ్ హై స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతికి చెందిన అంగోత్ రాణి, 7వ తరగతి గాండ్లోజు రక్షిత లు ఈనెల 3,4 తేదీల్లో మెదక్ జిల్లా తూప్రాన్ లో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడల్లో సైతం రాణించి జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్ర కీర్తి ప తాకాన్ని ఎగురవేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, ప్రిన్సిపాల్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ అడ్వైజర్ నాజి యా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, వైస్ ప్రిన్సి పాల్ ప్రకాష్, కోచ్ ప్రశాంత్ కుమార్, పీఈటి లు రియాజుద్దీన్, రాజేష్, భద్రయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.




## నేటితో ముగిసిన సర్పంచ్‌ల పదవి కాలం

### మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమం



నర్సింహులపేట ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్. నేటితో ముగిసిన సర్పంచ్ పదవీకాలం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ లకు వీడ్కోలు సన్మాన కార్యక్రమం. గురువారం మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు, సన్మాన కార్యక్రమం లో వివిధ గ్రామాల నుండి సర్పంచులుగా ఎన్నికై ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవి కాలం పూర్తి చేసిన వారికి వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో, గ్రామాభివృద్ధి లో ఈ ఐదు సంవత్సరాలు భాగమైనందుకు ఎంతో సంతోషంగా ఉందనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ వివేక్, ఎస్ ఐ సతీష్, ఎంపీఓ సోములాల్, వివిధ గ్రామాల సర్పంచ్ లు,పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం: శివారపు శ్రీధర్




కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిగటిద్దాం అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట ప్రధాన కార్యదర్శి, హమాలీ అండ్ కూలి యూనియన్ ఉపాధ్యక్షులు సకినాల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి శివారపు శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రామిక ప్రజలపై స్వదేశీ, విదేశీ బడా పెట్టుబడిదా రులు, ఫాసిస్టు శక్తుల దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం.. ఫిబ్రవరి 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు ఆలిండియా వర్కర్స్ రిసెస్టెన్స్ డే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని,విద్య, వైద్య ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణను నిలిపివేయాలని,8 గంటల పని దినం,పరిరక్షణ – పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకై కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.మత విద్వేష రాజకీయాలను ప్రతిఘటించాలని ,హమాలీ కూలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ జరుగు సభను జయప్రదం చేయాలని శ్రీధర్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమిట్టగడుపుల వెంకన్న, బండి రాజు,పయ్యావుల అనిల్, సిట్ల సంజీవ, సురేష్,దూడపాక కృష్ణ, తురక రాద, కోడి సమ్మక్క, శోభ, రుక్కమ్మ, నీల, సుమతి, సోనా, కమల, తార, రాధిక, ప్రమీల, బుళి, హరిలాల్, చందన్, సాంబయ్య, కిషన్, హేమి,తదితరులు పాల్గొన్నారు.


# బెల్ట్ షాపును ప్రోత్సహిస్తున్న వైన్ షాపు యజమాన్యాలు

### పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు

### పాలు,పెరుగు సరఫరా కంటే

### బెల్టు షాపులకు వైన్ సరఫరా ఎక్కువ

నెల్లికుదురు ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్(సూర్య): మండల కేంద్రంలోమద్యం కొనుగోలుదారుల కంటేబెల్ట్ షాపులపైవైన్ షాప్ యాజమాన్యాలు అధిక ప్రా ముఖ్యత చూపిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. మండలంలో 36 గ్రామ పంచాయతీలలో సుమారుగా300 నుండి 350 బెల్ట్ షాపుల ఏర్పడి,వీధి వీధినమద్యం అమ్మకాలు బెల్టు షాపులు చెప్పినఅధిక ధరకు విక్రయిస్తున్నారు.మారుమూల గ్రామాలలో కూలి పని వ్యవసాయ పని చేసుకునే నిరుపేదలుచేతిలో పైస లేనప్పటికీఅప్పులు పెట్టి,అప్పులు చేసి,బంగారంతా కట్టు బెట్టిమరి కుటుంబాలను వీధిపాలు చేసి మద్యం సేవిస్తున్నారని మందుబాబుల కుటుంబాలు వాపోతున్నాయి. మండల కేంద్రంలోని మూడు వైన్ షాపులు సిండికేట్గా ఏర్పడి రీటెల్ రెండు హోల్సేల్గాఒక్కటి మద్యం అమ్మకాలు చేపడు తూసాయంత్రం 8:45 కాగానేమూసి వేస్తున్నారని,మద్యం కొనుగోలు చేసేవారు బెల్ట్ షాపులను ఆశ్రయించి అధిక ధరలు వెచ్చించాల్సి వస్తుందనిఆందోళన వ్యక్తపరుస్తున్నారు. నిబంధనలకువ్యతిరేకంగా యదేచ్ఛగామద్యం అమ్మకాలపై



40 రూపాయల నుండి 50 రూపాయల వరకుబెల్ట్ షాపులు లాభం చేసు కుంటున్నాయని,మద్యం కొనుగోలుదారుల కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండాలంటేఅధికారులు స్పందించిబెల్ట్ షాపులను అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.

# సర్పంచులసేవలు మరువలేనివి

### వివిధ కుల సంఘాల నాయకులు

### సర్పంచుల పదవీకాలం ముగియడంతో వీడ్కోలు సమావేశం



నెల్లికుదురు ఫిబ్రవరి 1మేజర్ న్యూస్ (సూర్య): ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచులు చేసిన సేవలు మరువలేనివని మండల కేంద్రంలో నివివిధకుల సంఘాల నాయకులు అన్నారు. గురువారం మం డలం లోనినెల్లికుదురు, ఎర్రబెల్లిగూడెం,బ్రాహ్మణకొత్తపల్లి, నల్లగుట్టతండా గ్రామాలలో సర్పం చుల నువివిధ కుల సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు,కో ఆప్షన్ సభ్యులు,వార్డు మెంబర్లుఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచులుబీరవెల్లి యాదగిరి రెడ్డి,బొమ్మెర అశోక్ గౌడ్, చింతకుంట్ల యాకన్న,బానోతు భీముడు నాయక్ వేరువేరుగా మాట్లాడుతూ ఈ ఐదు సంవత్స రాల కాలంలో గ్రామస్తుల సహకారంతో సాధ్యమైనంత అభివృద్ధి చేశామని అన్నారు .ప్రజా సేవలో ఎన్నో ఆటుపోట్లు తగిలినప్పటికీఅవరోధాలు పొగడ్తలు ఉన్నప్పటికీ బాధలకు కుంగి పోకుండా పొగడ్తలకు పొంగిపోకుండా నిరాడంబరంగా గ్రామ శ్రేయస్సు కొరకైపాటుపడ్డామని అన్నారు.గ్రామస్తుల సహకారంతో మళ్ళీసర్పంచ్ అవకాశం వచ్చినట్లయితేగ్రామ సేవకుడిగా పనిచేసే దిశగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెన్నాకులవాణి పంచాయతీ కార్యదర్శులు కోచ్చర్ల వెంకటేశ్వర్లు, అశ్విని, సునీత, రాకేష్, ఉప సర్పంచులు గుండ్లపల్లి యాకయ్యచిర్రయకాంతంగౌడ్, సుధాకర్, గ్రామనాయకులు టిఆర్ఎస్ నాయకులు వెన్నాకుల శ్రీనివాస్,పులి రామచంద్రు, గొట్టిముక్కల ఆది రెడ్డి,వరిపెల్లి ఉప్పలయ్య,గడ్డం యాలాద్రి,మాల మహానాడు జాతీయపోలిట్ బ్యూరో చైర్మన్ యశోద భాస్కర్,ఎమ్మార్పీఎస్ నాయకులు ఉప్పలయ్య,వెన్నం సుధాకర్రెడ్డి, వెన్నంక్రాంతి, బొల్లుమురళి యాదవ్, కారం ప్రశాంత్, కారోబార్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, నివాళులు అర్పించిన, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏటూరునాగారం, ఫిబ్రవరి 01,( మేజర్ న్యూస్ సూర్య ): ఏఐసీసీ మహిళ ప్రధాన కార్యదర్శి,పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ,ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు, ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో బాస పెద్ద సమ్మయ్య, ఇటీవల మరణించగా గురువారం, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని భరోసానిచ్చిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయుబ్ ఖాన్, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్ , మాడుగురి ప్రసాద్, టౌన్ బీసీ సేల్ అద్యక్షుడు వలస తిరుపతి, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,యూత్ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్,బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,టౌన్ అద్యక్షుడు ఎండీ సులేమన్,చిప్ప అశోక్, మండల నాయకులు కొయ్యాల రంజిత్,చామర్తి కిషోర్, గోపాల్,ఎస్సి సేల్ మండల అద్యక్షులు కర్నే సత్యం,మండల మహిళా కో-ఆర్డినేటర్ గికురు భాగ్య, పెయ్యాలా సమ్మయ్య, మదరి రాంబాబు,ఇర్సవడ్ల కిరణ్, బ్లాక్ యూత్ ప్రధాన కార్యదర్శి వసంత శ్రీనివాస్,మాజీ టౌన్ అధ్యక్షులు తాల్లపెల్లి నరేందర్,ఇరవేని రాంలాల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో

కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ కేసముద్రం మండలంలో పర్యటించి కల్వల గ్రామంలోని మోడల్ స్కూల్ ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దిశగా మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు కావలసిన





సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఏడవ,పదవ తరగతుల విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను గుర్తించేందుకు పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అదనపు కలెక్టర్ లెనిన్ ఉత్సవ్ టోప్పో మాట్లాడుతూ.. పాఠశాలలో వసతులు కల్పనపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,పాఠశాలల పర్యవేక్షణ అధికారి విజయ కుమారి,మండల నోడల్ అధికారి కొత్త జగన్మోహన్ రెడ్డి,ఎంపీటీసీ అశోక్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఏఐసిటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేత

కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తాము పాల్గొంటున్నందున కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు సెలవు మంజూరు చేయాలని కోరుతూ గురువారం మండల ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక హోదా శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వము కార్మిక చట్టాలనునిర్వీర్యం చేయడంలో భాగంగానే నాలుగు లేబర్ కోడులుగా విభజించిందని,కార్మిక అధికారులకు కార్మిక హక్కులను కాపాడడానికి తనిఖీలకు వెళ్లకుండా వారి యొక్క అధికారాలను కట్టడి చేసిందని ఆయన అన్నారు.కార్మిక హక్కులను కాపాడుకోవడంలో భాగంగా కార్మిక చట్టాలను కాపాడుకోవడంలో భాగంగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్నారని కంచ వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో దారావత్ ఈరన్న, పయ్యావుల వెంకన్న, గుగులోతు లక్ష్మణ్, వెంకన్న, దాన్హా,మార్కెట్ అధికారులు గ్రేడ్ 3



రాజేంద్రప్రసాద్,మార్కెట్ గ్రేడర్ తదితరులు ఉన్నారు.

# కుష్టి వ్యాధి పట్ల ఉన్న భయాన్ని విడనాడాలి



### మొగుళ్లపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: కుష్టు రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మొగుళ్లపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి అన్నారు. మహాత్మా గాంధీ 75 వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశాల మేరకు మండల మెడికల్ ఆఫీసర్ నాగరాణి నేతృత్వంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గురువారం మండలంలోని కొర్కిశాల గ్రామపంచాయతీలో, కస్తూర్బా పాఠశాలతో పాటు మోడల్ స్కూల్లో, యుపిఎస్ పాఠశాలలో, పోతుగల్లు గ్రామపంచాయతీ ఆవరణంలో కుష్టి వ్యాధిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వైద్య సిబ్బంది.. ప్రజలతో, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పోరండ్ల నాగరాణి మాట్లాడారు. బ్యాక్టీరియా వలన కుష్టి వ్యాధి వస్తుందని, చర్మానికి, నరాలకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి 3 నుండి 5 ఏళ్ల కాలం పడుతుందని, దీనికి లింగ బేధం, వయస్సుతో సంబంధం లేదన్నారు. వంశపారపర్యంగా సంభవించే వ్యాధి కాదన్నారు. ఈ వ్యాధిని ఎండిటి చికిత్సతో 6 నెలల నుండి 12 నెలల్లో పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు. చర్మంపై ఏ రకమైన మచ్చలు ఉన్న సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి..ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని.. కుష్టు వ్యాధి పట్ల ఉన్న భయాన్ని విడనాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొర్కిశాల గ్రామ సర్పంచ్ దానవేణి రాములు, పారా మెడికల్ జిల్లా అధికారి మల్లయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, ఏఎన్ఎం శ్రీలత, రెండు పాఠశాలల సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# కల్వాల మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే



కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వాల గ్రామంలోని టీస్ మోడల్ స్కూల్ ను మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శిం చారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మురళి నాయక్ తరగతి గదులను, విద్యార్థుల ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. పాఠశాలలో పూర్తిస్థాయిలో అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. అధ్యాప కులు అంకిత భావం,వృత్తి నిబద్ధతతో పనిచేయాలని, విద్యార్థులతో స్నేహభావం తో మెలుగా లని, విద్యార్థులకు అర్థమయ్యే



రీతిలో పాఠాలను చెప్పాలని, విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఎమ్మెల్యే వెంటకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, కాం గ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,బండారు దయాకర్, ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్,ఎంపీటీసీ అశోక్ రెడ్డి, తరాల సుధాకర్, ఎండీ నవాజ్ అహ్మద్, ఎండీ తాజ్జొదిన్,గండి శ్రీనివాస్,బొడ విక్కి, పెద్దగోని రవి, మూరగుండ్ల అనంతరాములు,దినేష్, ఆకుల సుధాకర్,కళ్లెం శ్రీను,సుధాకర్,గంట బాలకృష్ణ,రాకేష్, సమీర్, యశ్వంత్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఎదుట మావోయిస్టు పార్టీ సెక్షన్ కమాండర్

### లొంగిపోయిన నక్సలైట్లకు అండగా ఉంటామని ఎస్పీ వెల్లడి

### ప్రభుత్వం కల్పిస్తున్న సరెండర్ కం రిహాబిరిటేషన్ సద్వినియోగం చేసుకోవాలని మావోలకు ఎస్పీ సూచన

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్): మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ సెక్షన్ కమాండర్ గా ఎదిగిన బీమా అలియా సంజు, ముచ్చకి దుల్గో అలియాస్ సోనీ అనే ఇద్దరు మావోయిస్టులు గురువారం జిల్లా ఎస్పీ శబరిష్ ముందు లొంగిపోయారు. ప్రభుత్వం కల్పించిన సరెండర్ కం రిహాబిలిటేషన్ పాలసీలో భాగంగా మావోయిస్టు పార్టీ ఏ సెక్షన్ కమాండర్ పోలీస్ ఎదుట అతని భార్యతో సహా లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం చెర్ల మండలం బూరుగుపాడుకు చెందిన నుబీమా దళ సభ్యుడి నుండి అంచలంచలుగా అసిస్టెంట్ కమాండర్ గా ఎదిగాడు. ఈ క్రమంలో అతను భార్య కూడా దలంలోకి చేరి అంచలంచెలుగా ఎదిగింది. అయితే మావోయిస్టు పార్టీ సిద్ధాం





తాలు నచ్చక, అక్కడి వివక్షతను తట్టుకోలేక లొంగిపోయినట్టు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లొంగుబాటు నక్సల్స్ విలేకరులకు వివరించారు. మావోయిస్టులు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా మావోయిస్టులో వివక్ష జరుగుతుంది అని ఆహారం నుండి అన్ని విషయాల్లో అగ్ర నేతలు వివక్షత చూపించడం తోనే తాము లొంగుబాటు ద్వారా జనజీవ స్రవంతిలోకి చేరామని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులపై ఇప్పటికే పలు కేసులు నమోదయి ఉన్నాయి కాగా మావోయిస్టు లొంగుబాటును ఉద్దేశించి జిల్లా ఎస్పీ శబరిష్ విలేకరితో మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించే సాకుతో నక్సల్స్ అమాయక ప్రజలను ప్రభావితం చేస్తూ సమాజాన్ని దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఇకనైనా మావోయిస్టులు ప్రభుత్వం కల్పిస్తున్న సరెండర్ కం రిహాబిలిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని ప్రశాంత జీవనం కలపాలని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డి అశోక్ కుమార్, డిఎస్పి రవీందర్ పాల్గొన్నారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

### 2003-04 పదో తరగతి బ్యాచ్ ఆర్థిక సహాయం

### మలిశెట్టి దేవదాసుకు 32 వేల రూపాయలు సహాయం



ఇనుగుర్తి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండలం అయ్యగారి పెల్లి గ్రామంలో ఆపదలో ఉన్న మిత్రునికి అండగా నిలబడిన బాల్య మిత్రులు. బాల్య మిత్రుడు అయినటువంటి మలిశెట్టి దేవదాసు తను అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని 2003-2004 పదవ తరగతి బ్యాచ్ వారు వారి యొక్క బాల్య మిత్రుడైన మలిశెట్టి దేవదాసు కు 32000/-వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. మళ్లీ తను ఇలాంటి పరిస్థితి రాకూడదని మంచిగా ఉండాలని వారి యొక్క బాల్య మిత్రులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2003-2004 పదవ తరగతి బ్యాచ్ మరియు స్థానిక సర్పంచ్ శోభన్ మండల ఇనుగుర్తి హై స్కూల్ పిఈటి కొమ్ము రాజేందర్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా

### కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్



కేసముద్రం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వ్యవహార శైలి సక్రమంగా లేదని ఆరోపిస్తూ, విద్యాబోధన అస్తవ్యస్తంగా మారిందని, పాఠశాల హాస్టల్ లో కనీస వసతులు లేవని,తమ పిల్లల చదువులు భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందని,తక్షణం ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తప్పించి, పాఠశాలలో వసతులు కల్పించి విద్యాబోధన గాడిలో పెట్టాల ని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం మోడల్ స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ లో విద్యార్థులకు వసతులు కల్పించడంలో, విద్యాబోధనలో సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ప్రిన్సిపల్ కు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు.పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించి,నాణ్యమైన బోధన అందేలా చూడాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, నివాళులు అర్పించి,ఆర్థిక సాయం అందజేసిన రాణి రుద్రమదేవి ఆటో యూనియన్ సభ్యులు



ఏటూరునాగారం, ఫిబ్రవరి 01,( మేజర్ న్యూస్ సూర్య ): రాణి రుద్రమదేవి ఆటో యూనియన్ అధ్యక్షులు ఇర్సవడ్ల కిరణ్ , ఆధ్వర్యం లో ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెంలో జేజల చంటి ఇటీవల మరణించగా ,గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులు అర్పించి, సేకరించిన 8000/- రూపాయల ను, వారి కుటుంబ సభ్యులకు, ఆర్థిక సాయంగా అందజేసి కుటుం బానికి భరోసానిచ్చిన, రాణిరుద్రమదేవి ఆటో యూనియన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇర్సవడ్ల కిరణ్,గౌరవ అధ్యక్షులు కునూర్ కృష్ణ,తాళ్లపెల్లి నరేందర్,గడ్డం మహేష్, సభ్యులు పాగా నాగరాజు, గౌస్,రవి, కృష్ణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర పనుల్లో పంచాయతీరాజ్ శాఖ పరుగులు

### యుద్ధ ప్రాతిపదికన పనుల నిర్వహణ

### ఫిబ్రవరి 10 వరకు పూర్తిస్థాయిలో పనులు పూర్తి

### పంచాయతీరాజ్ శాఖ ఈఈ అజయ్ కుమార్ వెల్లడి

### మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ చొరవతో మరిన్ని అభివృద్ధి నిధులు

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్): మేడారం జాతర ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన జన జాతర అయితే మేడారం జాతర పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతాయని జాతర పనులకు ముందస్తు ప్రణాళిక లేకుండానే అధికారులు ఆగం మేఘాల మీద పనులు జాతర దగ్గరికి వచ్చాక చేపడతారని అనేక విమర్శలు వినిపిస్తాయి అయితే పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిల ప్రత్యేక చొరవతో పంచాయతీరాజ్ శాఖకు చెందిన పనులను ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులను పరుగులు పెట్టిస్తున్నారు. మేడారం జాతర నిధుల్లో భాగంగా ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను విడుదల చేయగా పంచాయతీరాజ్ శాఖకు 10.67కోట్ల నిధులను కేటాయించారు. వీటితోపాటు అదనంగా ఆలస్యంగా 1.12 కోట్ల నిధులను మంజూరు కి అనుమతించారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ఇప్పటికే 80 శాతానికి పైగా పనులు పూర్తికాగా మొదట టెండర్లు ప్రారంభించిన పనులు నాలుగో తారీఖు వరకు పూర్తి అవుతాయని, ఆలస్యంగా గుర్తించి కేటాయించిన పనులు ఫిబ్రవరి 10 వరకు పూర్తి అయితాయని పంచాయతీరాజ్ శాఖ ఈఈ అజయ్ కుమార్ సూర్యప్రతినిధికి వివరించారు. పనులు పూర్తి నాణ్యతతో ఫిబ్రవరి 10 వరకు అన్ని పనులు పూర్తిచేసే విధంగా పని చేస్తున్నామని ఈఈ తెలిపారు.







#### చిన్న ఆలోచనతో శాశ్వత పరిష్కారం

మేడారం జాతరకు ఎన్నో మార్గాలు ఉన్నప్పటికీ మరిన్ని ప్రత్యామ్నాయ మా ర్గాలతో భక్తుల రాకపోకలకు వెసులుబాటు దొరుకుతుంది. ఇందులో భాగంగా నే గతంలో రాఘవపట్నం రోడ్డును పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేవారు. అయితే గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల బ్రిడ్జి కనెక్టివిటీ రెండువైపులా పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలంటూ జిల్లా కలెక్టర్ పిఆర్ ఈఈ అజయ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. వాగులో నుండి రోడ్డు వేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించగా, జిల్లా కలెక్టర్ అనుమతితో శాశ్వత నిర్మాణం నిర్మాణం కోసం పిఆర్ ఈఈ 40 లక్షల అంచనాలతో కొట్టుకుపోయిన రోడ్డును పూర్తిస్థాయిలో కనెక్టివిటీ కలిపేందుకు అంచనాలు సిద్ధం చేసి టెండర్ కి వెళ్లారు. అయితే సదరు గుత్తేదారు 31.68 లెస్ తో టెండర్ వేసి 28 లక్షలతో సదరు పని పూర్తి చేసేందుకు అగ్రిమెంట్ చేసుకోగా కేవలం అతి తక్కువ కాలంలోనే పనులు పూర్తి చేయడం ఇంజనీరింగ్ అధికారుల చిత్తశుద్ధికి కాంట్రాక్టర్ నైపుణ్యానికి అద్దం పడుతుంది. ఒక చిన్న ఆలోచన, జిల్లా కలెక్టర్, అధికారుల సహకారంతో తాత్కాలిక పనులు కాస్త శాశ్వత పనులుగా మారిపోయాయి. దీంతో గ్రామస్తులు సీతక్కకు పాలాభిషేకం చేసి తన కృతజ్ఞతలు తెలిపారు.



#### ఎన్నో సవాళ్లు అయినా అధిగమిస్తాం

మేడారం జాతరలో పనులు పూర్తి చేయాలంటే ఎన్నో సవాళ్లతో కూడుకు న్నదని, సమ్మక్క సారలమ్మ తల్లుల దయతో అన్ని సవాలను అధిగమించి నాణ్యతతో కూడిన పనులను చేసేందుకే తాము కృత నిశ్చయంతో ఉన్నామని, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిల పూర్తి సహకారంతో మేడారం జాతర పనులు పూర్తిగా వేగవంతంగా నాణ్యతతో జరుగుతున్నాయని పిఆర్ ఈఈ అజయ్ కుమార్ తెలిపారు.

---

## నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా పెద్దగౌని రాజు



దేవరుప్పుల ఫిబ్రవరి 01 (మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచంలోనే అతి పెద్ద యువజన సంస్థలలో ఒకటైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యులుగా బిజెపి జనగామ జిల్లా నాయకుడు పెద్దగౌని రాజుని కేంద్ర ప్రభుత్వ యూత్, స్పోర్ట్స్ మంత్రి వర్యులు అనురాగ్ సింగ్ ఠాకూర్ నియమించారు. ఈ సందర్భంగా పెద్దగౌని రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు అరుట్ల దశమంత్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ గారికి దొంగరి మహేందర్ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సుంకరనేని కోటేశ్వర రావు తదితర రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న కార్యకర్త మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## గ్రామానికి సేవ చేయడం అదృష్టం



గణపురం, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: పుట్టిన ఊరికి సర్పంచిగా సేవ చేయడం తన అదృష్టమని బుద్ధారం సర్పంచ్ గండ్ర ఆగం రావు అన్నారు. గురు వారం బుద్ధారం గ్రామపంచాయ తీలో ఏర్పాటు చేసిన సమావేశలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాలు సర్పంచిగా తన పాలన కొనసాగడానికి సహకరించిన వార్డు సభ్యులకి, ప్రజలకి, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బుద్ధారం గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన హయాంలో పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డ్ ఎడ్యుకేషన్ షెడ్డు స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులను చేసినట్టు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అందుకు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడి దినేని అశోక్ ఉప సర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, వార్డు సభ్యులు సుజాత సురేష్, కిరణ్ ,మాలభద్రయ్య, కొవ్వూరి భద్రయ్య, తుర్రి చంద్రమ్మ, బొచ్చు స్వప్న ,శంకర్, విజయ కొండల్, కొంతం రామా గణపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి

### సిఐ వేణు చందర్

చిట్యాల, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్: మాదక ద్రవ్యాల వ్యసనాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని స్థానిక సీఐ వేణుచందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వేణు చందర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయి. మత్తు పదార్థాల పట్ల జగత్త వహించాలన్నారు. చాపకింద నీరులా వ్యాపిస్తున్న డ్రగ్స్ తో యువత భవిష్యత్తు అంధకారం అవుతోందని, సరదాగా మొదలయ్యే ఈ అలవాటు చివరికి బానిస గా మార్చుతుందని చెప్పారు. డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరు. స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి చివరికి ఆత్మహత్యలకు దారి తీయోవచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాలను నివారణ కొరకు ప్రతి కాలేజీలో ఒక కమిటీ ఏర్పాటు చేశామని ఒక పోలీస్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాలలోని ఒక విద్యార్థి, మరియు ఒక పేరెంట్ ఉంటారని ఆ కమిటీ ఎప్పటికప్పుడు మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి ఇన్ఫర్మేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తారని తద్వారా విద్యార్థులను మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జంగిలి రమేష్, కానిస్టేబుల్స్ సిద్ధార్థ, లాల్ సింగ్, లింగన్న, బాలకృష్ణ కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌లపై చర్యలు తీసుకోవాలి

### కొమరం భీమ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్

### కలెక్టర్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: కాంట్రాక్టర్ తో కొమ్మక్కై అక్రమ ఎక్స్పిరియన్స్ సర్టిఫికెట్ ఇచ్చి రూ. 50 లక్షల కాజేచేసిన భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్. సరైన సర్టిఫికెట్లు లేకున్నా అక్రమ లేబర్ లైసెన్సులు జారీ చేసి నా జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విరుకొండ వినోద లో పై చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కు గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్₹లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ సెక్యూరిటీ అండ్ సివిల్ సర్వీస్ వారి తో కుమ్మక్కై ఆరు నెలలు పని చేస్తే మూడు సంవత్సరాలు పనిచేసినట్టు అక్రమ ఎక్స్పిరియన్స్ సర్టిఫికెట్ ను రద్దుచేసి. మున్సిపల్ నుండి సుమారు 50 లక్షల రూపాయలు అక్రమాలకు పాల్పడిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జిల్లా ఇంచార్జి కే సతీష్ సెక్యూరిటీ అండ్ సివిల్ సర్వీస్ సరైన సర్టిఫికెట్లు లేకున్నా వారితో కుమ్మక్కై అక్రమంగా ఇచ్చిన ఫామ్ లేబర్ లైసెన్స్ లను రద్దు చేసి అక్రమాలకు పాల్పడి లైసెన్స్ లు ఇచ్చిన లేబర్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మేడారం జాతర పనుల పురోగతిపై, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా,పలువురు అధికారులకు సూచనలు

## ఇచ్చిన ఐటీడీఏ పీవో అంకిత్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 01,( మేజర్ న్యూస్ సూర్య ): మేడారం మహా జాతర ఏర్పాట్లు పైన, ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ పీవో అంకిత్ , గురువారం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జరుగుతున్న పనుల పురోగతి తెలుసుకొని, ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సంబంధిత అధికారులకు సూచనలు చేయడం జరిగింది.అందులో భాగంగా.. నాన్ సివిల్ ప్రభుత్వ విభాగాలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ములుగు డీఎంఎచ్ ఓ అప్పయ్య, తో పి వో అంకిత్ మాట్లాడుతూ, వైద్య శాఖ తీసుకుంటున్న ముందస్తు చర్యలు, పస్తుతం మేడారం వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 6 మెడికల్ క్యాంపుల వివరాలు, ఐటీడీఏ క్యాంప్ ఆఫీస్,టీటీడీ కళ్యాణమండపం,జంపన్న వాగు,రెడ్డి గూడెం స్కూల్,నార్లాపురం,సబ్ సెంటర్,సబ్ సెంటర్ మేడారం త్వరలో ఆర్టీసీ మేడారం తో పాటు ఇంకా కొన్ని ప్రదేశాలలో ఏర్పాటు చేయాలి అని పీఓ తెలిపారు. అలాగే మెడికల్ క్యాంపులకు కావలసిన అన్ని రకాల మందులు, అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలకు ఎటువంటి సందర్భంలోనైనా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ఆరోగ్య శాఖ పనితీరు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఉండాలని అప్పయ్య కు తెలియజేశారు. అదేవిధంగా మత్స్యశాఖ అధికారులతో మాట్లాడుతూ, జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో భక్తులు వాగులో స్నానం చేయడానికి, భక్తులు వచ్చినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎంతమంది గజ ఈత గాళ్లను, ఏర్పాటు చేస్తున్నారు అని, అడిగారు. అందుకు వారు సమాధానం ఇస్తు, గత జాతరలో 200 మంది గజ ఈతగాళ్ళు, అందుబాటులో ఉంచారు అని, ఈ మహా జతరాకు 210 మంది గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని వివరణ ఇచ్చారు. జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మత్స్యశాఖ తరపున అప్రమత్తంగా, ఉంటూ లైఫ్ జాకెట్ లను ఎక్కువ ఏర్పాటు చేసుకుని ధర్మకోల్ షీట్లు, లైట్ వెయిట్ ట్యూబ్స్, లాంటివి కూడా కావాల్సిన సామాగ్రిని ఎక్కువ ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉండాలని, మహా జాతరకు వచ్చే భక్తులకు జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా,అటవీ శాఖ ఏర్పాట్ల పైన వివరాలు తెలుసుకున్నారు. అటవీశాఖ అధ్వర్యంలో 200మంది సిబ్బంది, 11 వెహికల్స్ తో, 14 మిస్ట్ బ్లోయర్స్ తో మహా జాతర ఏర్పాట్ల లలో, సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.అలాగే ఈ జాతరకు




వస్తున్న భక్తులు అడవిలో వంటలు ఏర్పాట్లు చేస్తున్నపుడు,అడవి ఎలాంటి అగ్నికి, ఆహుతి అవకుండా అలాగే ,అడవిలో వుండే జంతువులు వర్థ్యాలను తిని ఎలాంటి ఇబ్బందులూ వన్యప్రాణుల కు జరగకుండా, చర్యలు తీసుకోవాలి అని పిఓ అటవీశాఖ అధికారులకు సూచించారు. ప శు సంరర్థక శాఖ అధికారులతో, మాట్లాడుతూ మహా జాతరకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు వాటి వివరాలను తెలుసుకున్నారు. అలాగే ఎడ్లబండ్ల ద్వారా వస్తున్న భక్తులకు, ఆ ప్రయాణ మార్గంలో కానీ జాతర ప్రాంగణంలో, పరిసరాల్లో మందు స్ప్రే చేసినప్పుడు, పశువులకు ఎలాంటి ప్రమాదాలు గానీ, ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే చర్యలు తీసుకునే విధంగా సిబ్బంది , మందులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లా పంచాయితీ అధికారి తో మాట్లాడుతూ, ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు వాటి వివరాలు తెలుసుకున్నారు.మహజతర లో పారిశుధ్యం చాలా ప్రాముఖ్యత, దృష్ట్యా రాజమండ్రి నుండి పారిశుధ్య కార్మికులను తీసుకోని రావటం జరిగింది అని ,మార్నింగ్ ప్రతి రోజూ పారిశుధ్య పనులలో పాల్గొంటారు. అని అలాగే బ్లీచింగ్ చేస్తూ మహా జాతరకు వస్తున్న భక్తులు వదిలి వెల్లిని వర్థ్యలను, ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి వెంకయ్య పీఓ అంకిత్ కి తెలిపారు.మహా జాతర కు కోట్లాది మంది భక్తులు వస్తున్న సందర్భగ పబ్లిక్ టాయిలెట్ల వద్ద ఎప్పటికప్పుడు శుభ్రపరచడం కోసం సిబ్బంది ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాయిలెట్స్ నిరంతరం వాడుకోవటానికి వాటిని శుభ్రపరుస్తూ ఉండాలని అలాగే శానిటేషన్లో 10 జోన్లుగా, ఏర్పడి జోన్లవారీగా అధికారులు నియమించుకొని ఎక్కడ కూడా అవంతరాలు ఏర్పడకుండా పారిశుద్ధ్య సిబ్బంది, మెరుగైన సేవలు అందిస్తూ ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పాగింగ్ చేస్తూ, హైజానిక్ మైంటైన్ చేయాలని సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని వారిని,కోఆర్డినేషన్ చేసుకుంటూ జాతర విజయవంతంలో భాగ స్వాములు, కావాలని అధికారులకు పి ఓ అంకిత్ సూచనలు చేయడం జరిగింది. విద్యుత్ సిబ్బందితో మాట్లాడుతూ, మహా జాతర పనుల్లో విద్యుత్ శాఖ చేస్తున్న పనుల వివరాలు టెలి కాన్ఫరెన్స్ ద్వారా, తెలుసుకోవడం జరిగింది. అలాగే విద్యుత్ శాఖ, సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,ఏలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ కోతలు లేకుండా, నిరంతరం విద్యుత్ అందే విధంగా, ముఖ్యంగా లైటింగ్ తో పాటు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడుతూ, అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లు ముఖ్యంగా లైటింగ్ పెయింటింగ్ తో పాటు ఆ ప్రాంగణంలో, తీసుకుంటున్న వివరాలు తెలుసుకొని, ముఖ్యంగా పెయింటింగ్ లైటింగ్, త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని సూచనలు చేయడం జరిగింది. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పోచం తో మాట్లాడుతూ, మహా జాతర విజయవంతంలో పాలుపంచుకుంటున్న అధికారులకు,సిబ్బందికి అతిధులకి ఏర్పాటు చేస్తున్న ఫుడ్ విషయాలని, అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా మహా జాతరకి పనిచేస్తున్న సిబ్బందికి అధికారులకి, ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా నాణ్యమైన ఫుడ్ అందించాలని, అలాగే వస్తున్న అతిథులకు ఏర్పాటు చేస్తున్న ప్రదేశాల వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వివి ఐ పి, వి ఐ పి, లకు ఫుడ్ సెక్టార్ లను ఏర్పాటు చేసుకొని, మంచి నాణ్యమైన ఫుడ్ అందించాలి, అని సూచించారు. ఇందులో భాగంగా మేడారం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఊరట్టం విద్యార్థులను, బయ్యకపేట, తాడ్వాయి ఆశ్రమ పాఠశాలల్లో తరలించి వారికి అక్కడ వసతులను ఏర్పాట్లు చేస్తున్నట్లు డి డి పోచాం చెప్పారు. అలాగే చివరిగా ఏ పి ఓ వసంత రావు,పి ఓ అంకిత్ వివరిస్తూ, అధికారులు, పూజారులు ఆదివాసీ సంఘాల నాయకులు చేస్తున్న కొన్ని సూచనలు, వారికి వివరిస్తూ వారిపై తగు చర్యలు తీసుకొని, ఆ ఏర్పాట్లు అన్నీ కూడా చూసుకోవాలని సూచించడం జరిగింది. ఈ టెలి కాన్ఫెరెన్స్ కార్యక్రమంలో పిఓ అంకిత్ ఐఏఎస్ తో పాటు ఏపీవో వసంతరావు , ఎస్ ఓ రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రాళ్లబాయి తండ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో రాములు

నర్మేట ఫిబ్రవరి 01 మేజర్ న్యూ స్ (సూర్య): నర్మేట మండలం బోమ్మాకూర్ ఎంపీపీఎస్ రాళ్లబాయి తండా పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులువార్షికోత్సవా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో రాములు, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాల్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు బంజారా వేషధారణలో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా డీఈవో రాములు మాట్లాడుతూ ప్రపంచంలో ఎవ్వరు దోచుకోలేని సంపద కేవలం చదివేనని ఇలాంటి మారుమూల తండాలో కార్పొరేట్ స్కూళ్లకు ప్రవేట్ పాఠశాలకు దీ టుగా వార్షికోత్సవాలు జరుపుకున్నందుకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థుల



తల్లిదండ్రులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా మహినిద్దీన్ , మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ కార్యదర్శి సుజాత ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక



టేకుమట్ల ఫిబ్రవరి01 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల,రామకిష్టాపూర్ (టి) గ్రామా నికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. యూనియన్ మండల అధ్యక్షుడిగా పెరుమాండ్ల క్రాంతి, ప్రధాన కార్యదర్శిగా కౌడ గాని నవీన్ ,కోశాధికారిగా కట్ల సధయ్య,ఉపాధ్యక్షులుగా అచ్చే నిరంజన్,లను ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా నూ తనంగా ఎన్నికైనా అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో నాకు ఈ భాద్యత అప్పజెప్పిన ట్రాక్టర్ యూనియన్ కమిటీ సభ్యులందరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ అది సునీత రఘు,టేకుమట్ల మాజీ సర్పంచ్ పా లాల సరోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు బందెల శ్రీను, గుని గంటి మహేందర్,తిప్పనవేని రాజయ్య, బందెల నరేష్, బా లయ్య, రాజేందర్, ఐలయ్య, మల్లేష్, రవీందర్, చందు, సాగర్, నర్సయ్య, రాజేష్, రంగపాణి ,చిరంజీవి, తిరుపతి,ప్రకాష్, తదితరులను ఎన్నుకున్నారు.



## తాపీ వర్కర్స్ సంఘం యూనియన్ అధ్యక్షుడిగా పైడయ్య

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడి కోసం జరిగిన ఎన్నికల్లో సమీప అభ్యర్థి పై 159 ఓట్ల మెజార్టీతో రుద్రారపు పైడయ్య గెలుపొందినట్లు సంఘం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా పైడయ్యకు బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ లు, తాపీ మేస్త్రి లు, కార్మికులు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్రపటాలకు గురువారం జిల్లా కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు  ఉపాధి హామీ ఉద్యోగుల పే స్కేలు ఫైల్ పై సంతకం చేసినందుకు గాను పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాక్ చైర్మన్ జమీర్ పాష మాట్లాడుతూ  ఉపాధి హామీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మంజుల దేవి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నితిన్  మంగిలాల్ నాగేంద్ర రాష్ట్ర టెక్నికల్ అసిస్టెంట్ సంఘం బాధ్యులు శ్రావన్  జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అధ్యక్షులు  రేణుక  , హెచ్ఆర్ మేనేజర్ ప్రవీణ్ కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నవీన్ కార్యదర్శులు నవీన్ షఫీ రాజేందర్  ప్లాంటేషన్ సూపర్వైజర్ శ్రీకాంత్, జాక్ సభ్యులు మనోజ్, రమేష్ తదితరులు  పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శించి బియ్యం అందజేత

### డిసిసి కార్యదర్శి గంగం నరసింహ రెడ్డి



నర్మెట ఫిబ్రవరి 0 1 మేజర్ న్యూస్ ( సూర్య): మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన  కాసర్ల లచ్చవ్వ  కొద్ది రోజుల క్రితం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న జనగామ జిల్లా డిసిసి కార్యదర్శి గంగం నరసింహారెడ్డి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోల్కొండ నరసింహులుతో కలిసి గురువారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చే కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు, ఆయన వెంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ... నర్మెట మండల్ మహిళా అధ్యక్షురాలు  మార్క చంద్రకల, నర్మెట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్ , యూత్ అధ్యక్షులు పల్లె ప్రభుదాస్, ఆంజనేయులు, కాసర్ల ఉమాకర్, కాసర్ల రాజు, మధుసూదన్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువు జ్ఞానంతోనే సమస్యలకు పరిష్కారం

### డిఎస్పి, రామ్మోహన్ రెడ్డి

మహాదేవపూర్. ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: విలువలు జ్ఞానంతో కూడిన చదువుల వల్ల సకల సమస్యలకు పరిష్కారం అని కాటారం డి ఎస్ పి, రామ్మోహన్ రెడ్డి అన్నారు, గురువారం నాడు మహాదేవపూర్  జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అనేక విద్యా కార్యకలాపాలలో ముందున్నారని తెలిసి పాఠశాల ని ఆయన సందర్శించారు, చదువు వివిధ రకాల సైన్స్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న విద్యార్థుల ను ఆయన అభినందించారు, పోటీలల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ పదివేల రూపాయల నగదు బహుమతినిఅందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి ఉపాధ్యాయులు అశోక్ మధు మండల విద్యాధికారి ఎ.దేవానాయక్,సర్పంచ్ శ్రీపతి బాబు తదితరులు పాల్గొన్నారు.





## కాటారం గ్రామ పాలకవర్గానికి ఘన సన్మానం

కాటారం, ఫిబ్రవరి 1, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని కాటారం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు గురువారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి, ఘనంగా సత్కరించారు. సర్పంచ్ తోట రాధమ్మ, వార్డు సభ్యులను, గ్రామ కార్యదర్శి, గ్రామ శానిటైజర్ కార్మికులను గ్రామ ఉపసర్పంచ్ నాయిని శ్రీను ఆధ్వర్యంలో శాలువాలు కప్పి  ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా  నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప సర్పంచ్  గా గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడేలా సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీడీవో శంకర్ నాయక్, షకీర్ ఖాన్ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నియామకం



గార్ల ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని పోచారానికి గ్రామానికి చెందిన చౌటుపు కళావతిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు నూనవత్ రాధా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత చంద్ర రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదివాసి రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ సొసైటీ  చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్  కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కు కళావతి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సుందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీను జిల్లా యూత్ నాయకులు యాకుబ్ పాషా  శ్రీకాంత్ నివేద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఉచితంగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### పాలకుర్తిలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత నమోదు కేంద్రం

### జనగామ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం



పాలకుర్తి, పిబ్రవరి 01(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్,నల్లగొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం అన్నారు. పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో బహుజన్ సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు ఆర్,ఎస్ ప్రవీణ్ కుమార్  ఆదేశానుసారము పట్టభద్రుల ఓటర్ ఉచిత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం హాజరై పట్టా భద్రులు అందరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ చిలుముల కృష్ణ, నియోజవర్గం అధ్యక్షులు పడమటింటి భాస్కర్,స్టేషన్ ఘన్పూర్ నియోజవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్, నియోజవర్గ ఉపాధ్యక్షులు కోతి సుధాకర్ చేరిపెల్లి కుమార్, వెల్పుగొండ కుమార స్వామి ,చీలుముల బాబు, సురేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలని వినతి



దేవరుప్పుల ఫిబ్రవరి 01 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వీఆర్ఏల వారసులకు నియామకపు ఉత్తర్వులు ఇప్పించాలని దేవరుప్పుల వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు పిట్టల రవి ఆధ్వర్యంలో వీఆర్ఏలు డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు చింత శివ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 26 జూలై 2023న వీఆర్ఏ లను రెగ్యులర్ చేస్తూ 81, 85, 98 జీవోలు జారీ చేసిందని, దీని ప్రకారం 21 సంవత్సరాలు నిండిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు చదువులను బట్టి జూనియర్ అసిస్టెంట్ రికార్డ్ అసిస్టెంట్ అటెండర్ క్యాడర్ నిర్ణయించారు. నేటికీ ఆరు నెలలు గడుస్తున్న మాకు ఇంత వరకు నియమాక ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో మా కుటుంబాలన్నీ మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ఇకనైనా ప్రభుత్వం నియమాక ఉత్తర్వులు జారీ చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో  వీఆర్ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెప్పాల మహేష్, సభ్యులు సింగారపు బిక్షపతి, చిక్కుడు మహేందర్, నీరటి మధుసూదన్, సింగారపు రాంనర్సయ్య, నీరటి అబ్బయ్య, దండు రవికుమార్, పి రామకృష్ణ, 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సర్పంచ్,వార్డు సభ్యుల సేవలు మరువలేనివి



సంగెం ఫిబ్రవరి 01(మేజర్ న్యూస్ సూర్య): సర్పంచ్ , వార్డు సభ్యుల సేవలు మరువలేనివని ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు.సంగెం గ్రామ పంచాయతీ పాలక వర్గం ఎన్నికై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎంపిపి కందగట్ల కళావతి హాజరై సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య,సర్పంచ్ గుండేటి బాబు, ఉప సర్పంచ్ శరత్ బాబు, సారయ్య, సుష్మ కృష్ణ, సుజాత సంపత్, మల్లికార్జున్, రేణుక రాజు, పద్మ మోహన్, గంగాధర్, సమ్మయ్య, దయామని సునీల్, చంద్రశేఖర్, సునీత  గ్రామ పంచాయతీ సిబ్బంది, సొసైటీ డైరెక్టర్ వీరస్వామి, నరహరి,సర్పంచ్ సతీమణి సునీత,గుండేటి సునీల్, సంగయ్య, చిన్ని, మెట్టుపెల్లి సునీల్, మాంకాళి మొగిలి, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.